అందుబాటులో జీలుగ విత్తనాలు

నెల్లికుదురు/ పెద్దవంగర, మే 25: జీలుగ, జనుము విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. నెల్లికుదురు మండలం నెల్లికుదురు, శ్రీరామగిరి, ఎర్రబెల్లిగూడెం సొసైటీ కేంద్రాల్లో, ఆలేరు ఏఆర్ఎస్‌కే సెంటర్లలో జీలుగ, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో ఎస్‌కే యాస్మిన్ తెలిపారు. జీలుగ, జనుము విత్తనాలు సొసైటీ, ఆగ్రోస్‌లలో అందుబాటులో ఉన్నాయని పెద్దవంగర ఏవో స్వామి తెలిపారు. 30కేజీల జీలుగ బస్తా 50శాతం సబ్సిడీపై రూ.2,137.50, 40కేజీల జనుము బస్తా రూ.2,510కు అందించనున్నట్లు వివరించారు.

ఈ-సెట్‌లో భానుకు 234వ ర్యాంకు

చిన్నగూడూరు, మే 25: జయ్యారం గ్రామానికి చెందిన తిపర్తి లక్ష్మినారాయణ కూతురు భాను ఈ-సెట్‌లో 234వ ర్యాంకు సాధించింది. జయ్యారం ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి వరకు చదివి పాలిటెక్నిక్ (ఈసీ) సూర్యాపేట ప్రభుత్వ కళాశాలో పూర్తి చేసింది. వెలువడిన ఈసెట్ ఫలితాల్లో భాను 234వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు తేజొన్న తరెడ్డి, రమేశ్, స్థానికులు అభినందించారు.

పేకాట స్థావరంపై దాడి

మహబూబాబాద్ రూరల్, మే 25 : పేకాట స్థావరంలపై పోలీసులు ఆదివారం దాడి చేశారు. రూరల్ ఎస్సై దీపికారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని జమాండ్లపల్లి శివారులోని పేకాట స్థావరంపై దాడి చేశారు. రూ.1,100, రెండు సెల్‌ఫోన్లు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అదుపులో తీసుకోగా, ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

నేడు లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ

మహబూబాబాద్ రూరల్, మే 25 : పట్టణ శివారులోని అనంతారం ఆదర్శ పాఠశాలలో సోమవారం లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏడీఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని అమలుకు సర్వేయర్లను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ శిక్షణ ఉంటుందని, ఎంపికైన సర్వేయర్లు శిక్షణకు హాజరు కావాలని సూచించారు.

జీపీవో పరీక్ష ప్రశాంతం

మహబూబాబాద్ రూరల్, మే 25 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారుల (జీపీవో) పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు మొత్తం 152 మంది అభ్యర్థులకుగాను 130 మంది హాజరుకాగా 22 మంది గైర్హాజరయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో పరీక్ష తీరును కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

అన్నదాత ఆగమాగం

- కొనుగోలు కేంద్రంలో కాంటాలు, తరలింపులో ఆలస్యం
- నర్సింహులపేటలో బస్తాలు తడిసి మొలకెత్తిన ధాన్యం

కాంటా పెట్టిన బస్తాల్లో మొలకెత్తిన ధాన్యం



నర్సింహులపేట, మే 25: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటాలు ఆలస్యం.. కాంటా పెట్టిన బస్తాలను మిల్లులకు సకాలంలో తరలించకపోవడం.. తరలించిన బస్తాలు తూకంలో తేడా ఉందంటూ మోసం చేయడం.. అకాల వర్షం కురిసి బస్తాలు తడిసి ముద్దయి మొలకెత్తడం.. వెరసి అన్నదాత ఆగమాగం అవుతున్నాడు. ధాన్యం కొనుగోళ్లను అధికారులు గాలికొదిలేశారని రైతులు ఆరోపిస్తున్నారు. నెల రోజుల క్రితం తీసుకొచ్చిన ధాన్యాన్ని కాంటా పెట్టడం లేదని ఆవేదన చెందుతున్నారు. రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షంతో నీరు బస్తాల కిందకు చేరి వడ్లు మొలకలు వచ్చాయి.

111 బస్తాలు తడిసిపోయాయి

నెల రోజుల కింద వడ్లు కొనుగోలు కేంద్రంలో పోసిన. 10 రోజుల కింద 395 బస్తాలు కాంటా పెట్టి నెట్టు వేశారు. లారీలు రావడం లేదని బస్తాలు మిల్లుకు తరలించలేదు. కింద నుంచి నీరు ప్రవహించి 111 బస్తాలు తడిశాయి. 50 బస్తాల్లో మొలకలు వచ్చాయి. ఇప్పుడు మల్లా బస్తాలు మార్చితెనే వడ్లు తీసుకపోతం అంటున్నారు. వడ్లు కొత్త బస్తాల్లోకి నింపాలంటున్నారు. కాంటా పెట్టిన వెంటనే తరలిస్తే ఇప్పుడు తిప్పల ఉండేదికాదు.

– మంద వీరన్న, రైతు, నర్సింహులపేట

ధాన్యం బస్తాలను మార్చి తరలించాలి

నర్సింహులపేట: కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టిన తర్వాత తడిసిన ధాన్యం బస్తాలను కొత్త బస్తాల్లోకి మార్చి మిల్లులకు తరలించాలని తహసీల్దార్ రమేశ్‌బాబు అన్నారు. ఆదివారం నర్సింహులపేట కొనుగోలు కేంద్రంలో తడిసి, మొలకెత్తిన వడ్ల బస్తాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై రైతులు ఆరోపణలు చేశారు. పైసలు ఇచ్చిన వారి వడ్లు కాంటాలు పెడుతున్నారని, చిన్న రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. నెల రోజులైనా వడ్లు కాంటాలు పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ తడిసిన వడ్లను ఎండిన తర్వాత కొత్త బస్తాల్లోకి మార్చాలని, కొనుగోలు కేంద్రంలో ఉన్న వడ్లు త్వరగా కాంటాలు పెట్టాలని చెప్పారు. పీఏసీఎస్ సీవో వెంకన్న ఉన్నారు.

మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

అనుమతులకు మించి చెరువు మట్టి తవ్వకం

- ఇటుక బట్టీలకు విక్రయిస్తూ భారీగా సంపాదన
- అనుమతులు ముగిసినా కొనసాగింపు

తొర్రూరు, మే 25: మండలంలోని గుర్తూరులో కంఠాయపాలెం రోడ్డుకు సమీపంలో ఉన్న కుంటలో రేగడిమట్టి అనుమతులకు మించి తవ్వకాలు చేస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ తవ్వకాల వెనుక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారని ఆరోపిస్తున్నారు. కుంటలో తవ్విన రేగడి మట్టిని ఇటుకబట్టీలకు అమ్ముకుంటూ కొందరు భారీగా డబ్బులు సంపాదిస్తున్నట్లు సమాచారం. అనుమతులు ముగిసి ఐదు రోజులు గడుస్తున్నా ఈ దందా కొనసాగుతోందని అంటున్నారు. అయినప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోనట్లుగా ఉండటంపై గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కుంటలో కొనసాగుతున్న మట్టి తవ్వకాలు

25ఏళ్ల తర్వాత తిరిగి వచ్చాడు..

భార్య, పిల్లలతో కుమ్మరికుంట్లకు రాగా ఆనందంలో కుటుంబం



తిరిగి వచ్చిన సురేశ్, భార్య, పిల్లలతో కుటుంబ సభ్యులు

దంతాలపల్లి, మే 25: ఇంట్లో నుంచి 25 ఏండ్ల క్రితం వెళ్లిన వ్యక్తి ఇప్పుడు తిరిగి రావడంతో ఆ కుటుంబం ఆనందోత్సాహంలో మునిగితేలుతోంది. మండలంలోని కుమ్మరికుంట్లకు చెందిన బొమ్మ ఉప్పలయ్య, పద్మ దంపతులకు వెంకన్న, సురేష్ కుమారులు. తల్లిదండ్రులు మృతిచెందగా ఇద్దరి పిల్లలను తాత బొమ్మ వీరయ్య, నాన్నమ్మ వెంకటమ్మ పెంచారు. నానమ్మ మృతిచెందగా తాత చిన్న మనుమడు సురేశ్‌ను 1998లో తొర్రూర్‌లోని ఓ హోటల్‌లో పనికి ఉంచాడు. నాడు సురేశ్ వయసు 12 ఏళ్లు. అతడు అక్కడి నుంచి ఎవరికీ తెలియకుండా వెళ్లిపోగా ఇన్నాళ్లు ఆచూకీ తెలియలేదు. ఆతర్వాత తాత కూడా మృతిచెందగా వెంకన్న తమ్ముడి కోసం వెతుకుతూ ఉన్నాడు. ఉన్నడో లేడో అని భావించగా ఆదివారం సురేశ్ గ్రామానికి తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. సురేశ్‌ను వివరాలు అడిగి తెలుసుకోగా తాత తమను పోషించే పరిస్థితి లేక తొర్రూర్‌లో ఓ హోటల్‌లో పనికి పెట్టాడని, అక్కడి నుంచి ఓ స్నేహితుడి సాయంతో విజయవాడకు వెళ్లి ఓ హోటల్‌లో పనిచేసేవాడినని, అక్కడ ఓ కుటుంబం తనను చేరదీసిందని తెలిపాడు. అక్కడే హేమలతను ప్రేమించి వివాహం చేసుకొని తిరుపతిలో ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగించినట్లు తెలిపాడు. ఇప్పుడు తన వాళ్లు గుర్తుకు వచ్చి భార్య హేమలత, 12 ఏండ్ల కూతురు, పదేళ్ల కుమారుడితో తిరిగి వచ్చినట్లు తెలిపాడు. 25 ఏళ్ల తర్వాత తనవాళ్లను కలవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పాడు.

మద్యం మత్తులో ఇరువర్గాల కొట్లాట

చికిత్స పొందుతూ యువకుడి మృతి

శివకుమార్(ఫైల్)

తొర్రూరు, మే 25: మద్యం మత్తులో ఇరువర్గాల యువకులు కొట్టుకోగా, తీవ్ర గాయాలైన ఓ యువకుడు హాస్పిటల్‌లో చికిత్సపొందుతూ ఆదివారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 23వ తేదీ రాత్రి ఒంటిగంట సమయంలో మాటేడుకు చెందిన ఎర్రం శివకుమార్(19), అభిమాల్ల గోపికృష్ణ, (పోలేపల్లి) ఆలకుంట్ల సుగుణాకర్ (మాటేడు)కాగు రాంచరణ్ (మాటేడు) రాయపర్తి మండలంలో ఓ శుభకార్యానికి డెకరేషన్ పని ముగించుకుని ఫతేపురంలోని చర్లపాలెం క్రాస్‌రోడ్ వద్ద ఆటోలో కూర్చొని మద్యం తాగుతూ ఉన్నారు. అదే సమయంలో చీకటాయపాలెంలో జరిగిన వివాహానికి హాజరై తిరిగి వస్తున్న తిరుపతి సంతోష్ (ఫతేపురం), తిరుపతి అజయ్ (ఫతేపురం) దాసరి రాజు (పెద్ద ముప్పారం), తిరుపతి ప్రదీప్ (ఫతేపురం), ఎండి సుఫియాన్ (తొర్రూరు) అక్కడికి చేరుకొని మద్యం తాగుతుండగా ఇరువర్గాల మధ్య ఘర్షణ పెరిగి బీరు సీసాలతో దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో శివకుమార్(19) తలకు బలమైన గాయం కాగా కోమాలోకి వెళ్లాడు. అతడిని వెంటనే తొర్రూరు పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి వరంగల్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పరస్పర ఫిర్యాదులతో మొత్తం తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు సీఐ గణేశ్, ఎస్సై ఉపేందర్ వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వర్ధన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

మాజీ మంత్రి సత్యవతికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శ

మహబూబాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ) : మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్న మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌ను ఆదివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోన్‌లో పరామర్శించారు. మోకాలి నొప్పితో బాధపడుతున్న ఆమె సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆమెను కేసీఆర్ ఫోన్ ద్వారా పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎలాంటి ఆందోళన చెందొద్దని, కొద్ది రోజులు విశ్రాంతి తీసుకుంటే తగ్గిపోతుందని, త్వరగా కోలుకొని మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రావాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

శ్రీను దంపతులకు నూతన వస్త్రాలు పెడుతున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులు

వేంనూరులో కాటమయ్య సంబురాలు

మహబూబాబాద్ రూరల్, మే 25 : మండలంలోని వేంనూరులో ఆదివారం కాటమయ్య పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు నలమాస శ్రీను నివాసంలో దంపతులకు నూతన వస్త్రాలను బహూకరించారు. పీఏసీఎస్ చైర్మన్ రంజిత్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లునావత్ అశోక్‌నాయక్, కిషన్‌నాయక్, మహమ్మద్ షరీఫ్, శారద, వెంకటేశ్వర్లు, మల్సూర్‌నాయక్, నలమాస సాయి, చాంప్లా పాల్గొన్నారు.

దివ్యాంగుడికి బ్యాటరీ ట్రై సైకిల్ అందజేస్తున్న యువకవి సతీశ్

దివ్యాంగుడికి బ్యాటరీ ట్రై సైకిల్ అందజేత

దంతాలపల్లి, మే 25: మండల కేంద్రంలో దివ్యాంగుడు దాసరి ఉపేందర్‌కు బ్యాటరీ ట్రై సైకిల్‌ను ఆదివారం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో దాత ముళ్లపూడి రమేశ్ – శిరీష దంపతులు తమ కుమారుడు ముళ్లపూడి అభిరామ్ బర్త్ డే సందర్భంగా సమకూర్చగా ఏపీజే అబ్దుల్‌కలాం అకాడమి డైరెక్టర్, యువకవి చిత్ర సతీశ్, నేనుసైతం యూత్ అధ్యక్షుడు కొక్కు ఓంకార్ అందించారు. బ్యాటరీ ట్రై సైకిల్ అందించిన దంపతులను అభినందించారు. యాకయ్య, ఝాన్సీ, మల్లయ్య, పద్మ, సునీత, లక్ష్మీ పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలపై మాట్లాడుతున్న ఎస్సై గడ్డం ఉమ

మూఢ నమ్మకాలు నమ్మొద్దు

డోర్నకల్, మే 25: ప్రజలు మూఢ నమ్మకాలు నమ్మొద్దని ఎస్సై గడ్డం ఉమ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని జోగ్యతండాలో పోలీస్ కళా జాగృతి బృందం ఆధ్వర్యంలో ప్రజలకు మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, సైబర్‌నేరాలు, మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే హెల్ప్‌లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని చెప్పారు. హెడ్ కానిస్టేబుల్ రామన్న, కానిస్టేబుల్ జావేద్ పాషా, సైదులు, కిషోర్ పాల్గొన్నారు.

గుర్తూరులో చెట్ల నరికివేత

- గతంలో 'పల్లెప్రగతి'లో నాటిన మొక్కలు
- అధికారుల మధ్య సమన్వయ లోపం
- 20 నుంచి 30 చెట్లు నరికేసిన విద్యుత్ శాఖ అధికారులు

గుర్తూరులో రోడ్డు పక్కన నరికేసిన చెట్లు

తొర్రూరు, మే 25: మండలంలోని గుర్తూరులో రోడ్డుకు ఇరువైపులా ఉన్న సుమారు 20 నుంచి 30 చెట్లను విద్యుత్‌శాఖ అధికారులు ఇటీవల తొలగించారు. దీంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పల్లెప్రగతి కార్యక్రమంలో లక్షలాది రూపాయల ప్రజాధనంతో మొక్కలు నాటారు. వాటిని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఉద్యోగులను నియమించి జీతాలు చెల్లిస్తోంది. ఏపుగా పెరిగి ప్రస్తుతం చెట్లుగా మారాయి. కానీ అధికారుల మధ్య సమన్వయం లేక నిర్లక్ష్యంగా నరికేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఓ శాఖ చెట్లను పెంచుతుంటే, మరోశాఖ అనాలోచితంగా నరికేయడంపై ప్రజల్లో నిరాశ కలిగిస్తోంది. మొక్కలు నరికేముందు సంబంధిత గ్రామస్థాయిలో ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా నేరుగా నరికేయడం సమంజసం కాదని అంటున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో పుల్లారావును వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం లేదని, ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'రైతు భరోసా'పై రైతుల్లో గందరగోళం

మాట్లాడుతున్న విజయసారథి

మరిపెడ, మే 25: రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద డబ్బులు ఎన్ని ఎకరాల వరకు ఇస్తుందో స్పష్టమైన విధానాన్ని ప్రకటించకపోవడంతో రైతుల్లో గందరగోళం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ విజయసారథి అన్నారు. ఆదివారం పురపాలక సంఘం పరిధిలోని ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్‌లో సీపీఐ మండల ఐదో మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రబీ సీజన్ పూర్తయి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్నా ఇప్పటికీ నాలుగు ఎకరాల్లోపు రైతులకే రైతు భరోసా అందించారని తెలిపారు. కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ, అర్హులైన వారికి కొత్తగా ఆసరా పింఛన్లు అందించాలని, ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న గందరగోళాన్ని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల కార్యదర్శిగా మారగాని బాలకృష్ణ, సహాయ కార్యదర్శిగా అబ్దుల్ రషీద్ మరో ఏడుగురితో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆత్మ డివిజన్ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కరణం రాజన్న, మల్లెపాక యాకన్న, పగిళ్ల అంజయ్య, అక్కినపల్లి రాములు, పాక వెంకన్న, తిప్పర్తి సైదులు, పానుబోతు వెంకన్న, మధు, లింగయ్య, రేగ నరసయ్య, గంట వెంకన్న పాల్గొన్నారు.

కేసముద్రం: శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో 2000-01 బ్యాచ్



దంతాలపల్లి: పెద్దముప్పారం జడ్పీ హైస్కూల్‌లో 1983-84 బ్యాచ్

అ'పూర్వ' సమ్మేళనాలు

నమస్తే నెట్‌వర్క్, మే 25: జిల్లాలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు జరిగాయి. కేసముద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో 2000-01 టెన్త్ బ్యాచ్ పాఠశాలలో కలుసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు శంకర్, సతీశ్‌రెడ్డి, యాకయ్య ఉన్నారు. పెద్దవంగర హైస్కూల్‌లో 2007- 2008 బ్యాచ్ 18 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. గురువులు గోవిందరావు, వీరస్వామి, గీత, విజయలక్ష్మిని సన్మానించారు. పూర్వ విద్యార్థులు జీవన్ రెడ్డి, శ్యామ్, అనూష, సమత, రాజు, రమ, అశోక్, నవీన్, రవీందర్, శ్రీకాంత్, రవి, ఉమ, స్వప్న, రేణుక, శారద, సతీష్, లింగన్న ఉన్నారు. దంతాలపల్లి మండలం పెద్దముప్పారం జడ్పీ హైస్కూల్‌లో 1983-84 పదోతరగతి విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 41 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. ఉపాధ్యాయులు వెంకటరత్నం, సోమయ్య, గోపిరెడ్డిని ఘనంగా సన్మానించారు. బయ్యారం మండలం ఇర్సులాపురం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 2007-08 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 18ఏళ్ల తర్వాత కలుసుకొని నాటి హెచ్ఎం డీ మాధవరెడ్డి, ఉపాధ్యాయులు డీఎస్ నాగేశ్వరరావు, బీ కాంతయ్య, టీ తులసీదాస్, నాను, వీరన్న, హెచ్ఎంలు శోభన్, పీడీ వాలు, వీరన్న, మంగీలాల్‌ను సన్మానించారు.

పెద్దవంగర: పెద్దవంగర హైస్కూల్‌లో 2007-2008 బ్యాచ్

బయ్యారం: 2007-08 పూర్వ విద్యార్థులు

మడిపల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

విగ్రహానికి పూలమాల వేస్తున్న శ్రీనివాస్

తొర్రూరు, మే 25: మండలంలోని మడిపల్లిలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు మంగళపల్లి శ్రీనివాస్ హాజరై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారా ప్రజలకు ఎన్నో హక్కులు లభించాయని అన్నారు. దళిత ఉద్యమకారులు, మేధావులు అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి, రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. మాజీ ఎంపీపీ అంజయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎస్కె అంకూస్, సీనియర్ నాయకుడు మాచర్ల వెంకన్న, గ్రామ ఇన్‌చార్జి మెకానిక్ రాజు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

కేసముద్రం, మే 25: మండలంలోని కాట్రపల్లిలో జల్లె విజేందర్‌కు చెందిన ఎద్దు ఆదివారం విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందింది. ఇటీవల వీచిన గాలివానకు విద్యుత్ తీగ తెగిపడింది. ఎడ్లమేతకు వెళ్లగా ఒక ఎద్దు తీగకు తగిలి మృతిచెందింది. దాని విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

నర్సింహులగూడెం ఆలయంలో చోరీ

నెల్లికుదురు, మే 25: మండలంలోని నర్సింహులగూడెంలో లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఎస్సై చిర్ర రమేశ్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో గుట్టపై ఉన్న లక్ష్మీనర్సింహస్వామి ఆలయం తలుపులను శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పగులకొట్టి రూ.2లక్షల విలువైన స్వామివారి వెండి విగ్రహాన్ని అపహరించుకెళ్లారు. ఆలయ కమిటీ చైర్మన్ మద్దినేని అయిలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యోగాతోనే ఆరోగ్య జీవితం

మహబూబాబాద్ రూరల్, మే 25 : ప్రతి ఒక్కరూ యోగ చేస్తే ఆరోగ్యకరమైన జీవితం పొందవచ్చని డాక్టర్ జేవీఎన్ చారి అన్నారు. కాళోజీ వాకర్స్ ఆధ్వర్యంలో 15రోజులపాటు యోగా ఉచిత తరగతులు నిర్వహించి ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ 15రోజులపాటు శిక్షణలో నేర్చుకున్నవి తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఉచితంగా శిక్షణ అందించిన డాక్టర్ జేవీఎన్ చారిని కాళోజీ వాకర్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మైస శ్రీనివాసులు, వెంకటరెడ్డి, లక్ష్మయ్య, విష్ణు వర్ధన్, వెంకన్న, శ్రీహరి పాల్గొన్నారు.

17ఏళ్ల తర్వాత కలుసుకున్నారు

కలుసుకున్న పూర్వ విద్యార్థులు

గార్ల, మే 25: గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల 2006-2008లో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థులు 17 ఏళ్ల తర్వాత పినిరెడ్డిగూడెం కొండలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఆదివారం కలుసుకున్నారు. కాలేజీ జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. పూర్వ విద్యార్థులు చింత కొండల్, మలీదు వెంకటేశ్, అక్బర్ పాషా, విజయ్, నవీన్, రవి, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, రాజేందర్, సురేశ్, కోటేశ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు లెనిన్, జర్నలిస్టులు

రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ రూరల్, మే 25 : ఈనెల 31న హైదరాబాద్ జలవిహార్‌లో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర ఉపాధ్యక్షుడు లెనిన్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో టీయూడబ్ల్యూజే (హెచ్-143) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రజతోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనతోపాటు ఏర్పడిన తర్వాత తెలంగాణ జర్నలిస్ట్‌ల ఫోరం జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి పరిష్కరించినట్లు తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డులను ఇంతవరకు అందజేయటం లేదన్నారు. టీయుడబ్ల్యూజే (హెచ్-143) జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్ట